रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १०-००
Price Rs.10-00
మూల్యము : రూ. 10-00

# भारत का राजपत्र
# The Gazette of India
भारत राजपत्रमु

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं २. | नई दिल्ली | बुधवार | ९ सेप्टंबर, २०२० | भाद्रपद | खण्ड २८ |
| No.2 | New Delhi | Wednesday | 9 September, 2020 | Bhadrapada | Vol. 28 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 9 సెప్టెంబర్, 2020 | భాద్రపద | సంపుటము 28 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 6th August, 2020

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Suits Valuation Act, 1887 [Act No.7 of 1887], (2) The Provisional Collection of Taxes Act, 1931 [Act No.16 of 1931], (3) The Central Boards of Revenue Act, 1963 [Act No.54 of 1963], (4) The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods (Regulation of Production, Supply and Distribution) Act, 1992 [Act No.41 of 1992], (5) The Right of Children to Free and Compulsory Education Act, 2009 [Act No.35 of 2009] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) దావాల మదింపు చట్టము, 1887 (1887లోని 7వ చట్టము), (2) పన్నుల తాత్కాలిక వసూలు చట్టము, 1931 (1931లోని 16వ చట్టము), (3) కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 (1963లోని 54వ చట్టము), (4) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారముల (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టము, 1992 (1992లోని 41వ చట్టము), (5) ఉచిత మరియు నిర్బంధ విద్య కొరకైన బాలల హక్కు చట్టము, 2009 (2009లోని 35వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# దావాల మదింపు చట్టము, 1887

## ([1]1887లోని 7వ చట్టము)

(11, ఫిబ్రవరి 1887)

దావాలకు సంబంధించి, న్యాయస్థానముల విచారణాధికార పరిధిని నిర్ధారణచేయు నిమిత్తమై కొన్ని దావాలను మదింపు చేయు పద్ధతిని విహితపరచుటకైన చట్టము.

దావాలకు సంబంధించి, న్యాయస్థానముల విచారణాధికార పరిధిని నిర్ధారణ చేయు నిమిత్తమై కొన్ని దావాలను మదింపు చేయు పద్ధతిని విహితపరచుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

నామము.

1. (1) ఈ చట్టమును దావాల మదింపు చట్టము, 1887 అని పేర్కొనవచ్చును, [2](మరియు ఇది 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము భాగము 'బీ' రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములకు తప్ప, యావద్భారత దేశమునకు (విస్తరించును.)[3]

### భాగము-1

### భూమికి సంబంధించిన దావాలు

భాగము-1 యొక్క విస్తరణ మరియు ప్రారంభము.

2. ఈ భాగము, [4](రాజ్య ప్రభుత్వము) అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా [5]ఆదేశించునట్టి స్థానిక ప్రాంతములకు విస్తరించును, మరియు అట్టి తేదీలలో అమలులోనికి వచ్చును.

అధికారపరిధి నిమిత్తమై భూమి విలువను నిర్ధారణ చేయుచు నియమములు చేయుటకై రాజ్య ప్రభుత్వమునకు గల అధికారము.

3. (1) రాజ్య ప్రభుత్వము, [6]*** కోర్టు ఫీజు చట్టము, 1870 (1870లో 7వది) యొక్క 7వ పరిచ్ఛేదపు (v)వ మరియు (vi)వ పేరాలలోను, (x)వ పేరాలోని ఖండము (డి)లోను పేర్కొనబడిన దావాలలో అధికారపరిధి నిమిత్తమై భూమి విలువను నిర్ధారణ చేయుటకై నియమములను చేయవచ్చును.

(2) ఆ నియమములు, ఒక స్థానిక ప్రాంతమునందు అంతటను లేదా ఏదేని భాగములో ఏదేని రకపు భూమి యొక్క లేక భూమియందలి ఏ హితము యొక్క విలువను

---

1. ఈ చట్టము, పంజాబ్ చట్టములు 1938లో 1వ చట్టము మరియు 1942లో 13వ చట్టముల ద్వారా పంజాబ్‌లోనూ, యూపీ చట్టము, 1939లో 7వ చట్టము ద్వారా యూపీలోనూ, మహారాష్ట్ర చట్టము, 1960లో 4వ చట్టము మరియు 1970లో 9వ చట్టము ద్వారా మహారాష్ట్రలోనూ మరియు హెచ్.పి. చట్టము, 1969లో 30వ చట్టము ద్వారా హిమాచల్‌ప్రదేశ్‌లోనూ సవరణ చేయబడినది. ఈ చట్టము, 1956లో 68వ చట్టము ద్వారా 1-1-1957 నుండి మణిపూర్ కేంద్ర రాజ్య క్షేత్రమునకు, ఎమ్.పీ చట్టము 1958లో 23వ చట్టము (అధిసూచింపబడినపుడు) ద్వారా మధ్యప్రదేశ్ అంతటికీ, పంజాబ్ చట్టము, 1960లో 43వ చట్టము ద్వారా పంజాబ్ బదిలీ చేయబడిన పంజాబ్ రాజ్య క్షేత్రమునకు, 1963లో 6వ Reg. 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచి (1-7-1965 నుండి) ద్వారా దాద్ర మరియు నాగర్‌హవేలికి, 1965లో 8వ Reg. 3వ పరిచ్ఛేదము మరియు అనుసూచి (1-10-1967 నుండి) ద్వారా లక్షద్వీప్ సంఘరాజ్య క్షేత్ర మంతటికి మరియు 1968లో 26వ చట్టము 3వ పరిచ్ఛేదము మరియు అనుసూచి ద్వారా పాండిచేరి సంఘరాజ్య క్షేత్రమునకు విస్తరింపజేయబడినది. ఈ చట్టము, మైసూరు చట్టము, 1955లో 14వ చట్టము ద్వారా బళ్ళారి జిల్లాకు, ఆంధ్రా చట్టము, 1956లో 7వ చట్టము ద్వారా ఆంధ్రాకు, మైసూరు చట్టము, 1958లో 16వ చట్టము ద్వారా బొంబాయి ప్రాంతం మరియు మైసూరు లోని కూర్గ్ జిల్లాకు మరియు రాజస్థాన్ చట్టము, 1958లో 3వ చట్టము ద్వారా రాజస్థాన్‌కు దానిని వర్తింపచేయుటలో రద్దు చేయబడినది.
2. శాసనముల (నెం.2) అనుసరణాదేశం, 1956 ద్వారా చేర్చడమైనది.
3. 2019లోని 34వ చట్టపు, 95వ పరిచ్ఛేదము మరియు 5వ అనుసూచి ద్వారా జమ్మూ మరియు కాశ్మీరు సంఘరాజ్య క్షేత్రము మరియు లద్దాఖ్ సంఘరాజ్య క్షేత్రములకు విస్తరించును (31.10.2019 నుండి అమలులోనికి వచ్చును).
4. "భాగము-ఏ రాజ్యము లేదా భాగము-సి రాజ్యము యొక్క ప్రభుత్వము"నకు అందులోనే ఉంచడమైనది.
5. చట్టములోని భాగము-1లో 2వ పరిచ్ఛేదము క్రింద పంజాబ్‌కు విస్తరింపజేసి, మరియు 1889 మార్చి 1వ దినమున అందులో అమలులోనికి రావలెనని ప్రకటించడమైనది; భారత రాజ్య పత్రము, 1889లోని భాగము-1, 107వ పేజీ చూడండి.
6. "సి లోని జి.జి యొక్క నియంత్రణకు అధ్యధీనమై", అనుపదములు ఏ.ఓ.1937 ద్వారా రద్దుచేయడమైనది.

నిర్ధారణ చేయవచ్చును, మరియు అదే స్థానిక ప్రాంతములో వేరువేరు స్థలములకు వేరువేరుగా విలువలను విహితపరచవచ్చును.

భూమికి సంబంధించిన కొన్ని దావాలలోని పరిహారపు మదింపు భూమి విలువను మించరాదు. 1870లో 7వ చట్టము.

4. కోర్టు ఫీజు చట్టము, 1870 యొక్క 7వ పరిచ్ఛేదము (iv) వ పేరాలో లేదా IIవ అనుసూచి యొక్క 17వ అనుచ్ఛేదములోగాని పేర్కొనబడిన దావా. పై కడపటి పరిచ్ఛేదము క్రింది నియమముల ద్వారా విలువ నిర్ధారణ చేయబడిన భూమికి, లేక భూమి యందలి హితమునకు సంబంధించినదైనయెడల ఆ దావాలో కోరబడిన పరిహారము అధికార పరిధి నిమిత్తము మదింపు చేయబడిన మొత్తము ఆ నియమముల ద్వారా నిర్ధారణ చేయబడినట్లుగా భూమి లేదా హితము విలువకు మించరాదు.

నియమములను చేయుట, వాటిని అమలుపరచుట.

5. (1) రాజ్య ప్రభుత్వము 3వ పరిచ్ఛేదము క్రింద నియమములను చేయుటకు పూర్వము, తద్విషయమై ఉన్నత న్యాయస్థానమును సంప్రదించవలెను.

(2) ఆ పరిచ్ఛేదము క్రింది నియమము అధికారిక రాజపత్రములో ప్రచురింపబడిన పిమ్మట ఒక మాసము గడచువరకు ఆ నియమము అమలులోనికి రాదు.

మద్రాసు సివిలు న్యాయ స్థానముల చట్టము, 1873 యొక్క 14వ పరిచ్ఛేదము రద్దు. 1873లోని 3వ చట్టము.

6. మద్రాసు సివిలు న్యాయస్థానముల చట్టము, 1873 విస్తరించియుండు కౌన్సిలులోని ఫోర్టు సెంట్ జార్జి యొక్క గవర్నరు పరిపాలన క్రింద గల రాజ్యక్షేత్రములలో ఏ విభాగములోనైనను 3వ పరిచ్ఛేదము క్రింది నియమములు అమలులోనికి వచ్చిన తేదీన మరియు అప్పటి నుండి, ఆ చట్టము యొక్క 14వ పరిచ్ఛేదము ఆ రాజ్యక్షేత్రములలోని ఆ భాగమునకు సంబంధించి రద్దగును.

## భాగము-2

## ఇతర దావాలు

భాగము-2 యొక్క విస్తరణ మరియు ప్రారంభము.

7. ఈ భాగము [1]*** 1887 జులై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

కొన్ని దావాలలో వాటి కోర్టు ఫీజు విలువ మరియు అధికారపరిధి విలువ ఒకటిగానే ఉండుట. 1870లో 7వ చట్టము.

8. కోర్టు ఫీజు చట్టము, 1870 యొక్క 7వ పరిచ్ఛేదపు (v)వ, (vi)వ, (ix)వ పేరాలలోను మరియు (x) వ పేరాలోని ఖండము (డి)లోను నిర్దేశింపబడిన దావాలు మినహా ఏ దావాలోనైనను కోర్టు ఫీజు చట్టము, 1870 క్రింద విలువనుబట్టి కోర్టు ఫీజు చెల్లింపదగియున్న యెడల, కోర్టు ఫీజును, సంగణన చేయుటకు నిర్ధారణ చేయదగునట్టి విలువయు మరియు అధికారపరిధి నిమిత్తమగు విలువయు ఒకటిగానే ఉండవలెను.

కొన్ని దావాల విలువను ఉన్నత న్యాయస్థానము నిర్ధారణ చేయుట. 1870లోని 7వ చట్టము.

9. కోర్టు ఫీజు చట్టము, 1870 యొక్క 7వ పరిచ్ఛేదపు (v)వ, (vi)వ పేరాలలోను మరియు (x) వ పేరాలోని ఖండము (డి)లోను పేర్కొనబడిన దావాలు మినహా, ఏ ఇతర వర్గపు దావాల యొక్క విషయవస్తువునైనను తృప్తికరముగ మదింపు చేయబడినట్లుగా తాను అంగీకరించనని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడినపుడు ఆ ఉన్నత న్యాయస్థానము ఆ వర్గపు దావాలు కోర్టు ఫీజు చట్టము, 1870 నిమిత్తమున్ను మరియు ఈ చట్టపు నిమిత్తమున్ను తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము నిమిత్తమున్ను వాటి విషయ వస్తువు, ఆ ఉన్నత న్యాయస్థానము ఈ విషయమున సబబని తలచి నిర్దిష్టపరచునట్టి విలువను కలిగియున్న ఎట్లో అట్లే భావింపబడవలెనని రాజ్య ప్రభుత్వపు పూర్వ మంజూరీతో ఆదేశించవచ్చును.

---

1. "శాసనముల (నెం.2) అనుసరణాదేశం, 1956 ద్వారా "భాగము-బి రాజ్యములు మినహా భారతదేశ మంతటికి విస్తరించును మరియు" అను పదములను వదలివేయడమైనది.

10. పంజాబు న్యాయస్థానముల చట్టము, 1884 (1884లోని 18వ చట్టము) యొక్క 32వ పరిచ్ఛేదపు రద్దు. రద్దు పరియు సవరణ చట్టము, 1891 (1891లోని 12వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము మరియు అనుసూచి-1 ద్వారా రద్దు చేయబడినది.

పంజాబు న్యాయస్థానముల చట్టము, 1884 యొక్క 32వ పరిచ్ఛేదము రద్దు. 1884లోని 13వ చట్టము. 1891లోని 12వ చట్టము.

## భాగము-3

## అనుపూరక నిబంధనలు

దావా లేక అపీలు అధికారపరిధి నిమిత్తము సరిగా మదింపు చేయబడలేదని అపీలులోగాని పునరీక్షణలో గాని ఆక్షేపణ చేయబడిన యెడల ప్రక్రియ.

11. (1) సివిలు ప్రక్రియాస్మృతి (1882లోని 14వది) యొక్క [1]578వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, మొదటి న్యాయస్థానపు దావా లేక, అపీలు హెచ్చుగ మదింపు చేయబడిన, లేక తక్కువగ మదింపు చేయబడిన కారణముగా లేక ఆ దావా లేక అపీలుకు సంబంధించి అధికారపరిధి లేనట్టి క్రింది అపీలు న్యాయస్థానము తద్విషయమున అధికారితను వినియోగించినదను కారణముగా ఉత్పన్నమైన ఆక్షేపణను-

(ఏ) వివాదాంశములు మొట్టమొదటిగా రూపొందింపబడి రికార్డు చేయబడిన ప్రప్రథమ న్యాయస్థానములో ఆకర్ణన సమయమున గాని, అంతకు పూర్వముగాని, ఆ ఆక్షేపణ చేయబడిననే తప్ప, లేక క్రింది అపీలు న్యాయస్థానములో ఆ న్యాయస్థానమునకు చేసిన అపీలు జ్ఞాపన పత్రములో ఆ ఆక్షేపణ చేయబడిననే తప్ప, లేక

(బి) దావా లేక అపీలు హెచ్చుగ మదింపు చేయబడినదనియు, లేక తక్కువగ మదింపు చేయబడినదనియు మరియు అట్టి హెచ్చు మదింపు లేక తక్కువ మదింపు ఆ దావాను గాని, అపీలును గాని గుణములను బట్టి పరిష్కరించుటకు భంగము కలిగినదనియు అపీలు న్యాయస్థానము తాను వ్రాతపూర్వకముగా నమోదు చేయు కారణముల వలన అది సంతృప్తి చెందిననే తప్ప,

అపీలు న్యాయస్థానము స్వీకరించరాదు.

(2) సదరు ఆక్షేపణ, ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ)లో పేర్కొనబడిన రీతిలో చేయబడియుండి, అయితే అపీలు న్యాయస్థానము ఆ ఉపపరిచ్ఛేదము యొక్క ఖండము (బీ) లో పేర్కొనబడిన రెండు విషయములను గూర్చియు సంతృప్తి చెందక యుండి మరియు తనకు చేయబడిన అపీలులో ఇతర అధారముల నిర్ధారణ కొరకు అవశ్యకమైన సామగ్రి తన చెంతనున్నచో అది, ప్రప్రథమ న్యాయస్థానములో గాని క్రింది అపీలు న్యాయస్థానములో గాని అధికారపరిధిలో లోపమేదియు లేనట్లుగా భావించి ఆ అపీలును పరిష్కరించవలెను.

(3) ఆక్షేపణ ఆ రీతిలో చేయబడియుండి, అపీలు న్యాయస్థానము ఆ రెండు విషయములను గూర్చి సంతృప్తిచెంది ఉండియు మరియు తన చెంత ఆ సామగ్రి లేనిచో, అపీళ్ల ఆకర్ణనకు సంబంధించి ఆ న్యాయస్థానమునకు వర్తించు నియమావళి క్రింద అపీలును

---

1. ఇపుడు సివిలు ప్రక్రియాస్మృతి, 1908లోని 99వ పరిచ్ఛేదము (1908లో 5వ చట్టము) చూడుడు.

పరిష్కరించుటకు ఉపక్రమించవలెను. కాని, అది దావాను గాని, అపీలును గాని క్రిందికి త్రిప్పి పంపినచో, విచారణకు వివాదాంశములను రూపొందించినచో లేక అదనపు సాక్ష్యము తీసికొనవలసి ఉన్నదని కోరినచో అది ఆ దావాను గాని, అపీలును గాని విచారణకు స్వీకరించుటకై తన ఉత్తరువును, సమర్థతగల న్యాయస్థానమునకు పంపవలెను.

1882లో 14వది.

(4) అపీలు న్యాయస్థానమునకు సంబంధించి ఈ పరిచ్ఛేదపు నిబంధనలు, వాటిని వర్తింపజేయదగినంత మేరకు, సివిలు ప్రక్రియాస్మృతి యొక్క [1]622వ పరిచ్ఛేదము లేదా తత్సమయమున అమలునందున్న ఇతర శాసనము క్రింద పునరీక్షణాధికార పరిధిని వినియోగించు న్యాయస్థానమునకు వర్తించును.

(5) ఈ పరిచ్ఛేదము, [2]*** 1887 జులై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

భాగము-1 గాని భాగము-2 గాని ప్రారంభమైనప్పుడు నడుచుచున్న చర్యలు.

12. భాగము-1 లేక భాగము-2లో నిదేదయు-

(ఏ) దావా మదింపుకు వర్తించదగిన భాగము-1 క్రింది నియమములు అమలులోనికి వచ్చుటకు పూర్వము లేదా సందర్భానుసారముగ, భాగము-2 అమలులోనికి వచ్చుటకు పూర్వము వేయబడిన ఏదేని దావాకు సంబంధించి, లేక

(బి) ఏదేని అట్టి దావా నుండి ఉత్పన్నమగు ఏదేని అపీలుకు సంబంధించి,

ఏ న్యాయస్థానపు అధికార పరిధికైనను భంగము కలిగించునదిగ అన్వయించబడరాదు.

---

1. ఇప్పుడు, సివిలు ప్రక్రియాస్మృతి, 1908లోని 115వ పరిచ్ఛేదము (1908లో 5వ చట్టము) చూడుడు.
2. శాసనముల (నెం.2) అనుసరణాదేశం, 1956 ద్వారా "భాగము-బి రాజ్యములు మినహా భారతదేశమంతటికి విస్తరించును మరియు" అను పదములను వదలివేయడమైనది.